దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - చెన్నూరు : ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పంట కోతకు వచ్చిన సమయంలో దెబ్బతిన్న పంటలను ఆర్డిఓ ధర్మ చంద్రారెడ్డి పరిశీలించారు. సోమవారం మండలంలోని శివాలపల్లి చెన్నూరు గ్రామ పొలాలలో వరి పంట దెబ్బతిన వాటిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మండలంలో పడినటువంటి 87.2 మిమీ వర్షపాతం నమోదైనదని, ఈ భారీ వర్షానికి వరి పంటకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చానని పేర్కొన్నారు. శివాలపల్లె, చెన్నూర్ రెవిన్యూ గ్రామాలలో 25 ఎకరాముల వరకు వరి పంట కోతకు సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, వ్యవసాయ అధికారి కే శ్రీదేవి, టీ సుజన ఎంఆర్ఐ, పి వీర నారాయణ వీఆర్ఓ శివాలపల్లె, రసూల్ వీఆర్ఓ చెన్నూర్, వీఏఏ శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను నిలదీస్తాం

విశాలాంధ్ర-జమ్మలమడుగు : మేడే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఏఐటీయూసి పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ కార్మికుల హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలను గద్దతించుతాం అని ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ ప్రభుత్వాలను హెచ్చరించారు మే డే సందర్భంగా పట్టణంలోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి విగ్రహం నందు ఏఐటీయూసీ జండాను సీనియర్ నాయకులు కామ్రేడ్ దండు రవి ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటో తేదీని కార్మిక దినోత్సవం గా జరుపుకుంటారు. 1 ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు దండు రవి సుబ్బన్న లాల్ బాషా ఆంజనేయులు రమేషు మా భాష మహబూబ్ బాషా హనుమంతు నాగేంద్ర శివ బెన్నీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు చిందించిన రక్తతర్పణమే మేడే: ఏఐటియుసి

విశాలాంధ్ర-బద్వేల్ : ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా బి కోడూరు మండలంలో ఏఐటీయూసీ స్థానిక ఆసుపత్రి ఆవరణంలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసి నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ.. 1886లో చికాగో నగరంలో 8 గంటల పని దినాల కొరకు వేలాదిమంది కార్మికుల రక్తంతో ఏర్పడినదే మే డే, అని ఆయన పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎర్ర పల్లె ప్రసాద్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కామ గాండ్ల ఓబయ్య, దళిత వేదిక, నాయకులు నాగిపోగు నారాయణ, ఎం సి కే డి పి ఎస్ వైస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మయ్య, కార్మిక నాయకులు రామోజీ అనిల్ సంతోష్ వంశి చిన్న ఓబయ్య సుబ్బయ్య, యాగప్ప, సగబాల ఓబయ్య మధు పాల్గొన్నారు.

మద్యం దుకాణంపై మహిళల తిరుగుబాటు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని పాతజూనియర్ కళాశాల సమీపంలోని ఓ మద్యం దుకాణంపై సోమవారం మహిళలు తిరుగుబాటు చేశారు. మద్యం దుకాణం వద్దంటూ మహిళలు నిరసనకు దిగారు. చాలా కాలం నుంచి మద్యం దుకాణంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ మద్యం దుకాణం చెన్నారెడ్డికాలనీ పరిధిలో ఉంది. కానీ ఇక్కడ మద్యం దుకాణం ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు మహిళలు గమనించారు. సోమవారం పెద్ద సంఖ్యలో మద్యం దుకాణం వద్దకు వచ్చి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఇక్కడ మద్యం షాపు వద్ద మద్యం ప్రియులు మందు సేవించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొంత మంది తాగుబోతులు వికృత చేష్టలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయం చాలా సార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా ఫలితంలేదన్నారు. ఇప్పటికైనా మద్యం దుకాణాన్ని ఇక్కడ నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తుల మహిళలతో మరోసారి తిరుగుబాటు చేస్తామని వారు హెచ్చరించారు.

అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు బనాయించడం శోచనీయం

-టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: స్థల వివాదం కోర్టులో ఉండగా కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ లేకున్న కోర్టులో పెండింగ్ ఉన్న వైకాపా పార్టీకి చెందిన నాయకులు స్థలంలో యధేచ్ఛగా ప్లాట్లు వేసుకొని అమ్ముకొంటూ ఉంటే దాన్ని టిడిపి ఇన్ చార్జ్ బీటెక్ రవీంద్రారెడ్డి ప్రశ్నిస్తే నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టడం శోచనీయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి(వాసు) అన్నారు. సోమవారం వేంపల్లె పోలీసు స్టేషన్లో ఉన్న టిడిపి నాయకులను పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిటెక్ రవీంద్రారెడ్డి అన్యాయాన్ని ప్రశ్నించినందుకు పోలీసులు ఏకపక్షంగా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ని ఏకపక్షంగా కేసులు పెట్టడం తాము ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాలను కోర్టులోనే తెల్చుకోవడం జరుగుతుంది అన్నారు. కేసులను ఎదుర్కోవడంతో పాటు వైకాపా నాయకులు చేస్తున్న అన్యాయాన్ని కూడ ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. కోర్టులో ఉన్న స్థలాన్ని ఏవిధంగా వైకాపా నాయకులు ప్లాట్లు వేసి అమ్ముకొంటారని చెప్పారు. ప్రశ్నించేందుకు స్థలం వద్దకు వెళ్లితే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టుతున్నారు. దౌర్జన్యంగా అధికారం ఉందని చెప్పి ఎవడిది పడితే వారి స్థలాలను కబ్జా చేస్తే అవి చెల్లవు అన్నారు. ప్రజలు కూడ వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకులు షేక్ షబ్బీర్, పివి రమణ, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మెదర రవి కుమార్, పసుపు లేటి వీరభద్ర డక్కా రమేష్, గోగుల మల్లి, జబివుల్లా మారుతీ, వెంకటయ్య ఈశ్వరయ్య, లోమడ చంద్రమోహన్ తదితరులు పల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం నూతన కమిటీ నియామకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన ప్రొద్దుటూరు అసెంబ్లీ నూతన కమిటీ నియామకం జరిగింది. మే డే సందర్భంగా సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రొద్దుటూరు అసెంబ్లీ నూతన కమిటీ నియామక పత్రాలను కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రితం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చార్లెస్ చేతుల మీదుగా అందజేశారు. యల్లయ్య ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు, కలందర్ ఉపాధ్యక్షుడు, మస్తాన్ వలీ డ్రైవర్స్ ప్రెసిడెంట్, జెబీవుల్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు, బలమనోహర్ బాబు ప్రధాన కార్యదర్శి, చిన్న సుబ్బయ్య, హనీఫ్, షబ్బీర్, అబూబకార్, మౌలాలి, రహ్మాన్, అల్లా బకాష్లను కార్యదర్శులుగా, మహమ్మద్ వల్లి జిల్లా కార్యదర్శిగా నియామక పత్రాలు అందుకున్నారు. పుల్లయ్య మాట్లాడుతూ కార్మిక విభాగం రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ మమత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోయన్ యస్ యూఐ జిల్లా అధ్యక్షుడు బాబు,హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు శివ, మహిళా జిల్లా శ్యామలా దేవి, నగర అధ్యక్షురాలు లావణ్య, యన్ యస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, కార్మిక విభాగం నాయకులు అశోక్, విక్కీ, ఉదయ్, యన్‌యస్‌యూఐ నగర అధ్యక్షుడు చెప్పలి శ్రీహరి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బస్సులతో పర్యావరణ పరిరక్షణ

కడప - తిరుపతికి నాన్ స్టాప్ ఎలక్ట్రిక్ బస్సులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎలక్ట్రిక్ బస్సులు సోమవారం రోడ్డెక్కనున్నాయి. కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో 12 విద్యుత్తు ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ చైర్మన్ ఏ. మల్లిఖార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరు నాన్ స్టాప్ బకింద నడవనున్నాయి. కడప, తిరుపతి నుంచి ఉదయం 4.30 గంటలకు తొలి బస్సు, రాత్రి 7.30 గంటలకు చివరి బస్సు నడపనున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ కాలుష్యం తగ్గించేందుకు తన వంతు బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఈరోజు ఈ ఎలక్ట్రానిక్ బస్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు సరైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోలలో త్వరలో ఎలక్ట్రానిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

ప్రణాళికా కార్యదర్శులకు బలవంతంగా హౌసింగ్ పర్యవేక్షణ బాధ్యతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని సచివాలయాల్లో ప్రణాళికా విభాగపు కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారికి జగనన్న లేఅవుట్ గృహ నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించేందుకు ఇక్కడి అధికారులు రంగం సిద్ధం చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఇక్కడి ఏడు మంది గృహ నిర్మాణ పర్యవేక్షకులపై సస్పెన్షన్ వేటు పడడంతో వారి పనులను కూడా వీరికి బలవంతంగా అప్పగించేందుకు వీలుగా సోమవారం వీరిని మున్సిపల్ అధికారులు జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకువెళ్లినట్లు సమాచారం. నిజానికి ప్రణాళికా విభాగపు కార్యదర్శులకు నిర్మాణం పనులపై ఎలాంటి అవగాహన ఉండదు. మరి అధికారులు ఆ కోణంలో ఆలోచించకుండా వీరికి ఆ బాధ్యతలు అప్పగించడం ఏ మేరకు సబబో ఆలోచించాల్సిన అవసరం ఉంది. సస్పెండ్‌కు గురైన సిబ్బంది స్థానంలో అదేవిభాగానికి చెందిన గ్రామీణ ప్రాంత సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అదనపు బాధ్యతలు అప్పగించడం మాని ప్రణాళిక విభాగం సిబ్బందిపై దృష్టి సారించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అసలే జగనన్న లే అవుట్ కాలనీలో పనులు మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో ఇళ్లనిర్మాణంపై అవగాహన లేని సిబ్బందిపై అదనపు భారం మోపేందుకు అధికారులు ఎలా సిద్ధపడ్డారని పలువురు దుయ్యపడుతున్నారు.

ఉపాధ్యాయులను వేధిస్తే ఉద్యమం తప్పదు: మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోగా, వేధింపులకు గురిచేయడం మానకపోతే ఉద్యమం చేపట్టక తప్పదని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ నందు సోమవారం జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో తీవ్ర ఆందోళనతో, మానసిక వేదనతో ఉపాధ్యాయులు బతుకులు వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఆదివారం, వేసవిశెలవులలో కూడా టీచర్లు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలోనే ఉండాలనే నిరంకుశ నిబంధనలు విధించి, వేధించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు. ఒక వేళ ఖచ్చితంగా పని చేయాలంటే, ఉపాధ్యాయులను నాన్ వెకేషన్ శాఖగా మార్చాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి, ఓపియస్ ను అమలు చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. మనకంటే బడ్జెట్ తక్కువగా ఉన్న ఛత్తీస్ఘడ్, రాజస్థాన్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ లాంటి చిన్న రాష్ట్రాలు సిపియస్ ను రద్దు చేసి, ఓపియస్ ను అమలు చేస్తుంటే, మన ప్రభుత్వం మాత్రం కాకి లెక్కలతో సాధ్యం కాదని చెప్పడం సమంజసంగా లేదన్నారు. ఓపియస్ తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదన్నారు. రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ, 2023 జూన్ తో పదకొండో పీఆర్సీ గడువు ముగుస్తున్నందున, జూలై-2023 నుండి పన్నెండో పీఆర్సీ అమలు కావాల్సి ఉన్నందున, వెంటనే పీఆర్సీ కమిటీ వేయాలన్నారు. బోధనకు అడ్డంకిగా మారిన బోధనేతర పనులను తప్పించండి మహాప్రభో అంటే ఐదేళ్లు, పదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలు, జనగణన విధులనుండి తప్పించి,ప్రతిరోజూ నిర్వహిస్తున్న బోధనేతర పనులైన నాడు నేడు, మధ్యాహ్నభోజనం, టాయిలెట్లు, జెవికె తదితర వాటి నిర్వహణ,యాప్ ల అప్ లోడింగ్ లాంటి బోధనేతర కార్యక్రమాల విషయంలో పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. పెండింగ్ లో ఉన్న డి.ఎ లు మరియు పి.ఆర్.సి, డిఎ బకాయిలను చెల్లించాలని, సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బదిలీలు పదోన్నతుల విషయంలో సంఘాలతో చర్చించి, స్పష్టమైన నిబంధనలు రూపొందించి, వేసవి శెలవులలోనే బదిలీలు పూర్తి చేయాలన్నారు. 2500 రూపాయల ప్రత్యేక భత్యంతో పని సర్దుబాటు ద్వారా స్కూల్ అసిస్టెంట్లుగా గత నాలుగు నెలలుగా పనిచేస్తున్న వారికీ ఇంతవరకూ వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం సరికాదన్నారు.స్కూల్ అసిస్టెంట్లుగా విధులలో చేరిన నాటినుండే వారిని రెగ్యులర్ పదోన్నతులుగా పరిగణించి, వేతన అమలు చేయాలన్నారు.సమస్యలపై సంఘాలు మాట్లాడితే విద్యాశాఖా మంత్రి గారు కాళ్లు పట్టుకునైనా పనులు చేయించుకోవాలి అని చెప్పడం ప్రభుత్వ నిరంకుశత్వ ధోరణికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ తీరు మార్చుకుని, పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేపట్టక తప్పదన్నారు. తదనంతరం ఉపాధ్యాయ, విద్యారంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నకేశవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, ఇలియాస్ భాష, బాలరాజు, సీనియర్ నాయకులు సురేష్ బాబు, నరసింహారెడ్డి, సంగమేశ్వరరెడ్డి, రాష్ట్ర కన్వీనర్లు రవిశంకర్ రెడ్డి,చంద్రశేఖర్, శంకర్ రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మహబూబ్ భాష, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలకోసమే మాస్టర్ ప్లాన్:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసమే మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కమీషనర్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాల్టీలో 1987వ సంవత్సరంలో మాస్టర్‌ప్లాన్ అమలు చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు 36సంవత్సరాల కాలం వరకు మాస్టర్ ప్లాన్ జనాభా ప్రాతిపదికన రూపకల్పన చేయకపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. 20సంవత్సరాలకు ఒక సారి మాస్టర్ ప్లాన్‌ను రూపకల్పన చేసి ప్రజలకు కావాల్సిన అవసరాలు తీర్చాలన్న ఆలోచన గత పాలకులకు లేకపోవడం పట్ల వారి చిత్తశుద్ధి ఏమిటో అర్ధం అవుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ అమలులో అభివృద్ధితో పాటు ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కమీషనర్ వెంకటరమణయ్య, ఏసీపీ మునిరత్నం, సచివాలయాల ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని వెంకయ్యకాల్వ పంచాయతీ పరిధిలోని గ్రామ వాలంటీర్లు ఇద్దరు సోమవారం ఎంపీడీఓ నాగప్రసాద్‌కు తమ రాజీనామా పత్రాలను అందచేశారు. అదే గ్రామంలోని బాలకృష్ణ అనే వాలంటరీని విధుల నుంచి తొలగించడంతో ఆయనకు మద్దతుగా మిగిలిన ఇద్దరు వాలంటీర్లు రాజీనామ చేయడం చర్చనీయాంశం అయింది. బాలకృష్ణ అనే వాలంటరీకి ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, విచారణ చేయకుండా విధుల నుంచి తొలగించడం దారుణం అని కేవలం రాజకీయ కారణాలతో తొలగించినట్లు స్పష్టంగా తెలుస్తుందని గ్రామ సర్పంచ్ వెంకటలక్షుమ్మ, వైకాపా నాయకులు మారుతీ, నీలకంఠలు పేర్కొన్నారు. వైకాపా కోసం ఎంతో శ్రమించామని గ్రామంలో మాకు తెలియకుండానే ఇలాంటి చర్యలు చేపట్టడం దారుణం అని వారు వాపోయారు. రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 6మంది వాలంటీర్లు ఉండగా వెంకయ్య కాల్వ గ్రామంలో 5మంది, పాలూరు గ్రామంలో 1ఉన్నారు. ఇప్పుడు 5మందిలో ఇద్దరు మిగిలారు. రాజీనామ చేసిన వారు పెన్షన్ కూడ పంపిణి చేయలేమని అధికారులకు వెనక్కి ఇచ్చేశారు.

కార్మికుడికి బానిస సంకెళ్ళు విముక్తి చెందినరోజు మేడే



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 137వ"మేడే "జయం తిని పురస్కరించుకునిఐదుకూడల్లో ఏఐటీయూసీజెండాను కార్మికులు ఎగరవేయడం జరిగింది. అనంతరం పట్టణంలోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతు న్న దానికి కార్మికులంతా మరోసారి స్వాతంత్ర ఉద్యమం లాగా కార్మికు లంతా ఒక తాటిపైకి వచ్చి పోరాటా నికి సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో, హమాలి, భవననిర్మాణం, మధ్యాహ్న, విద్యుత్, భోజనం, పంచాయతీ, సివిల్ సప్లై హమాలీ, ఆశ, అంగన్వాడి, హాస్టల్, సంఘాల కార్మికులు, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు, కేశవ, సుబ్బారెడ్డి, ఇమ్మానియేలు, సినమాల చెన్నయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మండల నాయకులు అబ్దుల్ ఖాదర్, పీరయ్య,వెంకటేశ్వర్లు, ప్రభాకర్, హుస్సేన్ రెడ్డి, చంద్ర, రామసుబ్బయ్య, నాయబ్, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, షాహిదా, నాగేష్, ఓబులమ్మ, గుర్రప్ప, ఆంథోనీ, శ్రీనివాసులు, అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి సత్కారం

విశాలాంధ్ర-కాశినాయన : తహసిల్దార్ ఆఫీస్ ఆవరణమునందు మాజీ ఎంపీ ప్రస్తుత తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పుట్టినరోజు వై వి సుబ్బారెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు వై బాలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు పురస్కరించుకొని రక్తదాన శిబిరం బాలు అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రతిసారి లాగే ఈసారి కూడా సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులను సత్కరించారు. అందులో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులను వై యస్ ఆర్ సి పి జెడ్ పి టి సి, సర్పంచులు, వై యస్ ఆర్ సి పి నాయకులు, డాక్టర్లు ఘనంగా సత్కరించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులలో పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ అభాగ్యులకు అనారోగ్యం భారిన పడిన వారికి అనాథ శవాలకు అంత్యక్రియలు పేద విద్యార్థులకు దాతల సహాయముతో పుస్తకాలు అందిస్తూ ముందుకు వెళుతున్న నన్ను గుర్తించి సత్కరించినందుకు వై వి సుబ్బారెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు వై బాలుకి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

పరిపాలనా వికేంద్రీకరణకు తూట్లు

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ రాజధాని, హైకోర్టు అమరావతిలోనే ఏర్పాటు చేసి పరిపాలనా వికేంద్రీకరణకు తూట్లు పొడిచారని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ 1953లో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవించిన తొలి నేతగా రాయలసీమ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత ఇరువురు రాయలసీమకు చెందిన వారేనన్నారు. అయినా రాయలసీమకు న్యాయం జరుగలేదన్నారు. 2014లో తెలంగాణ నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని, హైకోర్టు రెండు ఒకచోట ఏర్పాటు చేశారన్నారు. ముఖ్య మంత్రులు, ప్రతిపక్షనేతలు ఇరువులు ఆ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రాయలసీమ అన్ని విధాలా వెనుకబడిన ప్రాంతం, ప్రాంతం గురించి పట్టించుకోలేదన్నారు. దేశ ప్రజల దృష్టిని ఆకర్షించే విధంగా రాయలసీమ నిలిచిపోయిందన్నారు. రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేసుకుని భవిష్యత్‌లో జరిగే అసెంబ్లీ, లోకసభ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిచ్చి మరొక్కసారి దేశ ప్రజల దృష్టిని రాయలసీమను ఆకర్షించేలా చూడాలని అదే తమ ఆకాంక్ష అన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి:ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కే.కే.ఎన్.అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కే.కే.ఎన్.అన్బురాజన్ ఐ.పి.ఎస్. 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

మానవత్వం చాటుకున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర-సిద్ధవటం : రాజంపేట వినాయక నగర్ కు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు పచ్చకర్ల బుజ్జి వృత్తిరిత ఆటో డ్రైవర్ గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో మరణించడం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితుల్లు బాగాలేవు అన్న విషయం తెలుసుకున్న రాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్ స్వయంగా వారి నివాసనికి వేళ్ళి అతని కుటుంబాని పరామర్శించి 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. జనసేన క్రియాశీలకా సభ్యుడు పచ్చకర్ల బుజ్జి గారికి కుటుంబానికి ఎప్పుడు ఏం అవసరమొచ్చినా అండగా ఉంటామని అన్ని విధాల ఆదుకుంటామని అతని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కిర్తన, శ్రీమతి రెడ్డిరాణి, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీను, శంకరయ్య, బాలసాయి, గుగ్గిళ్ళ నాగార్జున, జయరాం చిన్నారి, రవి, హేమంత్, తదితరులు పాల్గోన్నారు.

ఆధ్యాత్మిక జీవనం దేవునితో సహవాసం

కందుకూరు పాస్టర్ రాజేంద్ర ప్రసాద్

విశాలాంధ్ర-సిద్ధవటం : మనిషి ఆధ్యాత్మిక జీవనం దేవునితో సహవాసమని కందుకూరు "క్రీస్తు రక్షణ సంఘం" పాస్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు గత ఆదివారం మండల పరిధిలోని కడపాయ పల్లెలో ఉన్న బేతనియా చర్చి పాస్టర్ ఫిలిప్ కుమార్తె శ్రీమంతం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాస్టర్ రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందులో మానవుడు ఎవరు, మానవుని ఎవరు నిర్మించారు,మానవ నిర్మాణం ఎందుకు జరిగింది. అనే మూడు అంశాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. దేవుడు ఆత్మ స్వరూపియని, అదృశ్యశక్తి యని, సృష్టి యావత్తూ ఆయన కృపతో ఆవిర్భవించిదని వివరించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి :ఎంపిపి

విశాలాంధ్ర - మైలవరం: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లోని మండల అభివృద్ధి కార్యాలయం లోని సభ భవనంలో మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి అధ్యక్షుతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యంపిపి సావిత్రి మాట్లాడుతూ వేసవిలో గ్రామాలలో తాగునీటి ఏద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సంబందించిన అధికారులకు సూచించారు. అ ఎవరికైన అర్హత ఉండి రేషన్ కార్డు, పెన్షన్, ఇళ్ళు మొదలైన పథకాలు రాకుంటే సంబంధించిన సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ మహాలక్ష్మి, వద్దిరాల ఎంపిటిసి అల్లే శారదామ్మ,చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర రెడ్డి నాయకులు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే కరెంట్ షాక్

విశాలాంధ్ర -వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ పాలనలో విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే కరెంట్ షాక్ కొడుతోందని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచడం వల్ల పేదలు, సామాన్యులు మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్ పాదయాత్ర సందర్భంగా అనేక హామీలు ఇచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక అనేక మార్లు విద్యుత్ చార్జీలను పెంచి మాట తప్పారన్నారు. మాట తప్పడం మడమ తిప్పడం జగన్‌కు షరామామూలైందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు సర్దుబాటు చార్జీల పేరిట రూ.3032కోట్లు అదనపు భారాన్ని మోపేందుకు వైసీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాలను జగన్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేనియెడల విద్యుత్ వినియోగదారుల నుంచి గట్టి షాక్ తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం పునః ప్రారంభం

విశాలాంధ్ర - వల్లూరు : శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం పునః ప్రారంభం కార్యక్రమాన్ని శ్రీరామరాజ్యం శాస్త్ర బద్ధమైన పూజ కార్యక్రమంతొ ఘనంగా భక్తుల మధ్యలో నిర్వహించడం జరిగింది... తిరుమల తిరుపతి దేవస్థానం మెంబెర్ టంగుటూరు మారుతి ప్రసాద్ దంపతులు ఈ సందర్భంగా హాజరై కాయకర్పూరం సమర్పించి స్వామివారిని ప్రత్యేక అలంకరణలో నిర్వహించారు. టీటీపీ బోర్డు మెంబర్ చేత 10000 మొక్కల విత్తనాలు పుష్పచలేశ్వర దేవాలయం ఆవరణంలో ఇరువైపులా చల్లించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామరాజ్యం వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాబత్తుల అండ కొండ రాముడు, అశ్విని (కర్ణాటక నుంచి), కిషోర్ యాదవ్,క్డప జిల్లా అధ్యక్షుడు అబ్బాయి గారి వెంకట సాయి, జింక మహేశ్, రాజశేఖర్, సోమ శేఖర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

బాబాయ్‌ని చంపిన హంతకుడు జగన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కడప జిల్లా పార్టీ కార్యాలయంలో కడప నియోజకవర్గ ఇంచార్జ్ వివిఎస్ అమీర్ బాబు ఆధ్వర్యంలో జగనాసుర అవినీతి నేర చరిత్రపై జగన్ పది తలలతో ఉన్న బొమ్మను మీడియాకు చూపుతూ ఒక్కొక్క అంశాన్ని చదువుతూ ఒక్కొక్క తలను చించుతూ ప్రజలందరికీ వివరించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు సానపు రెడ్డి, శివకొండ రెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, కడప జిల్లా ఉపాధ్యక్షులు నక్కల శివరాం, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర ఐ టీడీపీ ఉపాధ్యక్షులు షేక్ అబిద్, రాష్ట్ర వాణిజ్యం ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి, రవిశంకర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, 47 డివిజన్ ఇంచార్జ్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి 28వ డివిజన్ ఇంచార్జ్ గాజులపల్లి రాఘవ 22 వా డివిజన్ ఇంచార్జ్ పుట్టబోయిన శ్రీనివాసులు 46 వ డివిజన్ ఇన్చార్జ్ భరత్ కుమార్ 44 డివిజన్ ఇంచార్జ్ ఖాజా పీర్ 19 డివిజన్ ఇంచార్జ్ రామలసుమ్మ 5 డివిజన్ ఇంచార్జ్ బండి జయ శేఖర్ 13 డివిజన్ ఇంచార్జ్ చిట్టిబోయిన సుబ్బరాయుడు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి కోమ్మలపాటి సుబ్బరాయుడు షేక్ నూర్ భాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నగర నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు అందరూ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు హైదరాబాద్ లో దేశంలోనే ప్రతిష్టాత్మకంగా 650 కోట్లతో పరిపాలన సచివాలాయభవనం నిర్మించి బిఆర్ అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేయడం మరియు అంబేద్కర్ జయంతి రోజు 125 అడుగుల విగ్రహం హైదరాబాద్ మహానగరంలో నిర్మించి ఆవిష్కరింప చేయడం చంద్రశేఖర రావు రాజనీతిజ్ఞతకు నిదర్శనమని కడప నగరంలోని ఆర్టీసీ కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రశేఖర రావుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. కడప జిల్లా వివిధ దళిత వర్గాలకు చెందిన నాయకులు ఎస్సీ యునైటెడ్ ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ దళిత నాయకులు ఆమూరి బాలదాసు. మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహకార్యదర్శి కొప్పర్తి వెంకటరమణ లోక్ జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పెద్దివీడు నాగ మునయ్య. దళిత మిత్ర సేవా సంఘం జిల్లా సీనియర్ నాయకులు జెల్ల వెంకటనాధ. హెూలీ మినిస్ట్రీ పాస్టర్ సన్నపు మాణిక్యంలు ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేస్తూ ఫ్యాక్స్ పంపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



కార్పొరేట్లకు ఊడిగం తప్ప కార్మికుల మేడే పట్టని మోడీ

జెండా ఆవిష్కరణలో సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆదాని, అంబాని లాంటి కార్పొరేట్లకు ఊడిగం చేయడం తప్ప కార్మికుల మేడే పట్టని ప్రధాని నరేంద్ర మోడీ బారి నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ పేర్కొన్నారు. సోమవారం 137 వ మేడే ని పురస్కరించుకొని ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ స్టాండ్ వద్ద ఎఐటీయుసి జెండా ఆవిష్కరణ చేసి ఆటో కార్మికులతో కలిసి వెంకట శివ కేక్ చేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం భారత రాజ్యాంగం ద్వారా, ఉద్యమాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడం ద్వారా 12 గంటల పని, కార్మికుల హక్కులు కాలరాయడం ద్వారా మే డే స్ఫూర్తి కి దేశంలో మోడీ విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. మోడీ బాటలోనే జగన్ పయనిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఆర్.బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి మల్లికార్జున, ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మం, ఏఐటీయుసి నాయకులు శంకర్ నాయక్, నాగిరెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణస్వామి,రామకృష్ణ, పుల్లయ్య,నాగేంద్ర,ఆదాం, శంకర్, ఆంజనేయులు, నాగముని తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం:సిపిఐ

విశాలాంధ్ర-గోపవరం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం నాడు గోపవరం మండలం పిపీ కుంట సర్కిల్లో మరియు పట్టణంలో పలుచోట్ల ఉన్న ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా, పట్టణ అధ్యక్షులు నరసింహా, నాగేష్, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, నాయకులు వెంకట్రాయ్యులు, చిన్న, బాషా, మల్లయ్య మరియు పలు రంగాల కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కమలాపురం పట్టణంలో స్థానిక మూడు రోజుల కూడలిలో ఘనంగా మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంతకుముందే అంబేద్కర్ సర్కిల్లో కార్మికులతో కలసి జండా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జి.నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులకు పెద్ద పండగ రోజు మే డే అని అన్నారు. కార్మికులందరూ ఏకమై బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం వరప్రసాద్. ఏఐటీయూసీ నాయకులు. అమ్ములు. అనిత. శాంతమ్మ. హమాలీ యూనియన్ నాయకులు. విజయ్. సుబ్బరాయుడు. డీడీకేఎస్ నాయకులు. గంగయ్య. రాయప్ప. గంగిశెట్టి. సుబ్బయ్య. ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో ఘనంగా మేడే సంబరాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలికలో సోమవారం మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిగాయి. స్థానిక నాలుగురోడ్ల కూడలిలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం శివయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 18గంటల పనిదినాన్ని రద్దు చేసి 8 గంటల పనిదినం అమలయ్యేలా కార్మికులు జరిపిన పోరాటమే మేడే అని గుర్తుచేశారు. అంతకుముందు కడప రోడ్డులోని మార్కెట్ యార్డువద్ద నుండి కార్మికులు ప్రదర్శనగా నాలుగు రోడ్ల కూడలి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగాసురేష్, గంగాధర్, నారాయణ, రాధాకృష్ణ,భవానీ శంకర్, బియ్యం షరీఫ్, ఓబుల్‌రెడ్డి, శరత్, లీలాకృష్ణ, సరళ, బాలగంగమ్మ, రూతు, భాగ్యలక్ష్మీ, దానం, సంజీవ్, ఖాసిం, శీను, నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి:ఏఐటీయుసి

విశాలాంధ్ర - మైదుకూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మైదుకూరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో మార్కెట్ సర్కిల్ నందు, రాయల్ సర్కిల్ నందు, యువశక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నంద్యాల రోడ్డులోని అమ్మవారి శాల ఎదురుగా, సుమో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జీప్ స్టాండ్ దగ్గర, ఆర్టిసి ఆటో యూనియన్ స్టాండ్ నందు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో గేటు దగ్గర, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో నంద్యాల రోడ్డులోని సబ్ స్టేషన్ వద్ద, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు వద్ద ఎర్రజెండాలను ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటీయుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏ.వి. శివరామ్, ఏఐటీయుసి మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు పి భాస్కర్ లు జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర కి, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి కి, మున్సిపల్ ఏఈ నిరంజన్ రెడ్డి కి, మరియు నాయకులు పి శ్రీరాములు ఏవి శివారం పి భాస్కర్ లకు కార్మికులు ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో పెట్టుబడిదారుల మెడలు వంచి 8 గంటల పని దినాలను సాధించుకున్న అంతర్జాతీయ కార్మికుల హక్కుల దినోత్సవం మేడే అని వారు కొనియాడారు. పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు పరం కాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.పిరయ్య టీకేఎంయు నియోజకవర్గ కన్వీనర్ ఎస్.షావలి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.పవన్ కుమార్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాదర్ బాషా, షాబుద్దీన్, చిన్న, రాజు, షఫీ, కేశవరెడ్డి వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటసుబ్బయ్య, గవ్వల వెంకట సుబ్బయ్య, అలీ, సాయి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మునయ్య, నారాయణ, ఓబయ్య ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్.ఈశ్వరయ్య, రమణయ్య, మల్లేష్, అయోధ్య రాముడు ఐఏఎల్ నాయకులు ఎన్.శ్రీనివాసులు సుమో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, అనిల్, మాభాష, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా ఏకం కావాలి

విశాలాంధ్ర-కొండాపురం: కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులంతా ఏకం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్‌బాషా పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సంధర్భంగా కొండాపురం నందు ఏర్పాటుచేసిన మే డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు తారాదేవి, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణల ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ కార్యాలయం నుండి మెయిన్‌బజార్‌లో ర్యాలీగా ఏఐటీయూసీ స్థూపం వరకు చేరుకొని జెండా ఎగరవేసిన అనంతరం కేక్ కట్‌చేసి కార్మిక, కర్షక, శ్రమజీవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులకు ముద్దనూరు మండలం మంగపట్నం వద్ద గల మానసిక వికలాంగులకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు, సీపీఐ మండల సహాయకార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు, మానవహక్కుల నాయకురాలు రామాంజినమ్మ, జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో, మున్సిపల్ కార్యాలయం వద్ద రూబెన్ ఆధ్వర్యంలో, పుట్టపర్తి సర్కిల్ నందు ఆటో యూనియన్ అధ్యక్షుడు వై.హరి ఆధ్వర్యంలో, బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు గోపాల్ ఆధ్వర్యంలో, సివిల్ సప్లై గోడౌన్ వద్ద హమాలి యూనియన్ నాయకులు సూర్యుడు ఆధ్వర్యంలో, వాసవి సర్కిల్ వద్ద కృష్ణ ఆధ్వర్యంలో మే డే సంధర్భంగా అరుణపతాకాలు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐటీయూసీ మాజీ జిల్లా కార్యదర్శి బి.రామయ్యలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మచ్చాశ్రీను, మీరావలి, మధు, నాగమ్మ, సురేష్,

ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో 137వ మేడే దినోత్సవం

కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని 16 సెంటర్లలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు కేకు కట్టింగులు మిఠాయిలు కార్మికులకు పంచి అనంతరం కడప నగరంలోని పాత కలెక్టర్ ఆఫీస్ నుండి ర్యాలీ ప్రారంభమై పాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర బహిరంగ సభ నిర్వహించారు. ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షుడు పిచ్చినేని సుబ్బరాయుడు. ఏఐటీయూసీ కడప నగర ఉపాధ్యక్షుడు తారక రామారావు. బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరై బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎల్. నాగసుబ్బారెడ్డి, గాలి చంద్ర, కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ 'మేడే' ప్రపంచ కార్మికలోకానికి ఉత్తేజాన్నిచ్చిన స్ఫూర్తిదాయకమైన రోజు రాష్ట్రంలోని లక్షలాది మంది ఆటో, వీధి విక్రయదారులు, హమాలీ, టైలరింగ్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తేవాలని అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా అన్ని ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు.ఈ విధానాలను ప్రతిఘటించకపోతే, ఈ చట్ట సవరణలను తిప్పికొట్టకపోతే రాబోయే కాలంలో కార్మికులపై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్నారు. కార్మికుల అస్తిత్వానికే ప్రమాదం వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి. పెట్టుబడిదారుల చేతిలో కీలుబొమ్మలుగా మారి, కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించడం, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను రక్షించుకోవటం కార్మికవర్గం ముందున్న ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు. ఈ నేపథ్యంలో కడప నగరంలో ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించి, కేక్ కటింగ్ లు, మిఠాయిలు పంచి, అనంతరం పాత కలెక్టర్ ఆఫీస్ నుండి ర్యాలీ ప్రారంభమై పాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి. వేణుగోపాల్, సిపిఐ కడప నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ, ఏఐటీయూసీ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరెడ్డి, సిడబ్ల్యూసి హమాలీ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం, ఎస్‌టియు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి. ఎస్‌టియు కడప జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి, ఏఐటీయూసీ కడప నగర ఆఫీస్ బేరర్స్ గున్నా గోవిందు, తారకరామారావు, ఆర్. బాబు, నరసింహ, భీమరాజు, నారాయణ, శాంతమ్మ, నాగిరెడ్డి, సుబ్బరాయుడు, హుస్సేన్, రామాంజనేయులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కడప నగర నాయకులు రాధమ్మ, రమణమ్మ, రాగమ్మ, జనార్ధన్, రాజశేఖర్, పోతు, అంజి, జాను, పెంచలయ్య, మహేంద్ర, సిపిఐ కడప కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి, దస్తగిరి, నాగేంద్ర, చైతన్య, మధు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మాయచేసి మభ్యపెడుతూ..!

చిలమకూరు అక్రమ వెంచర్ ఏర్పాటుపై నోటీసు జారీ

నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించం: ఈవోపీఆర్‌డీ రంతుల్లయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో తాజాగా ఎలాంటి అనుమతులు లేకుండా వెలసిన వెంచర్ యజమానికి గ్రామ పంచాయతీ పక్షాన నోటీసులు జారీ చేసినట్లు ఈవోపీఆర్‌డి రంతుల్లయ్య స్పష్టం చేశారు. సోమవారం విశాలాంధ్ర పత్రికలో 'చిలమకూరులో అక్రమ వెంచర్లు' అనే శీర్షికన వచ్చిన కథనంపై స్పందన లభించినట్లు అయింది. ఇక్కడ ఓ యజమాని ల్యాండ్ కన్వర్షన్ మినహా ఇతరత్రా అనుమతులు లేకుండానే భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయాలకు సిద్ధం చేసిన సంగతి విదితమే. సదరు యజమాని నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా ప్రశ్నించిన గ్రామ పంచాయతీ సిబ్బందిని బుకాయించిన వైనం కూడా తెలిసిందే. తనకు అన్నిరకాల అనుమతులు ఉన్నాయంటూ కొనుగోలుదారులలో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం కూడా చేసినట్లు సమాచారం. గ్రామంలోని ప్రముఖులను సైతం తన వద్ద అన్నిరకాల పత్రాలు ఉన్నట్లు మభ్యపెట్టే ప్రయత్నం కూడా చేసినట్లు తెలిసింది. కాగా తాజాగా పంచాయతీ అధికారులు సదరు వెంచర్‌పై నోటీసు జారీ చేసిన సంగతి తెలుసుకున్న పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు సదరు యజమాని అందరిని మభ్యపెట్టినట్లు తేటతెల్లమైందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. సదరు యజమానికి వ్యక్తిగతంగా కాకుండా పోస్టు ద్వారా నోటీసులు అందించేలా చర్యలు తీసుకోవడంతో ఒకటి రెండు రోజుల్లో అవి అందే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఈవోపీఆర్‌డి రంతుల్లయ్య మాట్లాడుతూ సదరు యజమానికి నోటీసులు అందిన పిదప వెంచర్‌కు సంబంధించిన పనులను నిలుపుదల చేయని పక్షంలో తదుపరి చట్టపర చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేశారు.

అకాల వర్షం అన్నదాతకు నష్టం

180ఎకరాలల్లో నేలకొరిగిన వరిపంట

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతకు తీవ్ర నష్టం తెచ్చిపెట్టింది. నిశిరాత్రి వేళ ఉరుములు, మెరుపులతో కూడి వచ్చిన వర్షానికి పార్నపల్లె పరిధిలో సుమారు 180ఎకరాలల్లో సాగు చేసిన వరిపంట నేలకొరిగింది. సాగు కోసం వేలాది రూపాయల పెట్టుబడి వెచ్చించారు. ఇక దిగుబడి చేతికందే సమయంలో వరుణుడి ప్రతాపానికి వరపంట నేలపాలవడం రైతులు జీర్ణించుకోలేకున్నారు. పంట కోతదశకు వచ్చిన సమయంలో వరిపంట నేలరాలడంలో సాగు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయాధికారి రమేష్ సోమవారం పార్నపల్లె గ్రామంలో పర్యటించి దెబ్బతిన్న వరిపంటను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 180 ఎకరాలలో వరపంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశామన్నారు. పూర్తిస్థాయిలో వరిపంటను పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేస్తామన్నారు. ఆ తర్వాత ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన వెల్లడించారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర -పులివెందుల: పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పారిశుధ్య కార్మికులు గురుప్రసాద్, శ్రీనివాసులు, రాజు, అనురాధ, కైలాసం, నాగరాజులను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని టీడీపీ సీనియర్ నేత మద్దూరు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల పోరాటాల వల్ల శ్రమైక శక్తిని చాటుకుని వారి హక్కులను సాధించుకున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివ, ఆకుల ప్రసాద్, గోకనల్లి తేజవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, పి రామాంజనేయులు, పూల నరసింహులు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన డిఎస్పి ఎస్ఎండి షరీఫ్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డిఎస్పీ కార్యాలయంలో నూతన డిఎస్పి ఎస్.ఎం. డి, షరీఫ్ ను జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.డి తాహిర్,చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పి. మన్సూర్ అలీ ఖాన్‌లు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా మన కడప జిల్లా అన్ని యువత చెడు బానిసలకు అలవాటు పడి జీవితాలు నాశనాము చేసుకుంటున్నారు. అన్ని మురికి వాడాలలో బ్లూ కొట్స్ సిబందిని పెంచి యువత పై ఒక్క కాను వేయాలని వారు సూచించారు. అలాగే ట్రాఫిక్ సమస్యల పై కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు కోరారు.అలాగే తాము చేసే సేవా కార్యక్రమల లో పాల్గొవాలి అన్ని వారు డీఎస్పీ షరీఫ్‌ని కోరారు. డిఎస్పి షరీఫ్ మాట్లాడుతూ కడప పై అవగహన వుంది అన్ని తప్పకుండా బ్లూ కొట్స్ సిబంది ని పెంచుతానారు. తను కూడా జన వికాస్ సేవా సమితి నిర్వహించే కార్యక్రమలకు భాగ్య స్వామ్యం అవుతాన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ హెూమియోపతి వైద్యులు మరియు జన వికాస్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జన వికాస్ ప్రతినిధులు అబ్దుల్ వాజీద్, జావీద్ బాషా, వాలేపు పాల్గొన్నారు.

ఉత్సవాలను పర్యవేక్షించిన డీఎస్పీ, ఆర్డీఓ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఆరాధన గురుపూజ మహెూత్సవాల ఏర్పాట్లపై భక్తులకు వసతుల పైన మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణలు పర్యవేక్షించారు. రథోత్సవంపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తుతో రథోత్సవం విజయవంతం చేయాలని జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీతో కలిసి చర్చించారు. స్వామి ఆలయ మాడ వీధుల్లో రథంపై ఊరేగింపుకు భక్తులు అధికంగా పాల్గొంటారని, ఎక్కడా తోపులాట జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.

రథోత్సవంపై వీరబ్రహ్మేంద్రస్వాముల వారు గోవిందమాంబ మాడ వీధుల్లో రథోత్సవంపై ఊరేగింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రంఅయిన వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆరాధన గురుపూజ మహెూత్సవాల సంధర్భంగా గత వారం రోజుల నుండి అంగరంగ వైభవంగా స్వాముల వారి ఆరాధణ గురుపూజ మహెూత్సవాలు వైభవంగా నిర్వహించి, ప్రతిరోజు స్వాములవారికి సుప్రభాత సేవలు, అభిషేకాలు, గ్రామోత్సవంతో పాటు సోమవారం ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామ సంకీర్తనం, 8గంటలకు అభిషేకం, సహస్ర నామార్చన, 10గంటలకు ఉత్సవం-శాశ్విత ఉభయదాతలు శ్రీ తుర్లపాటి సాంబశివరావు వీరి ధర్మపత్ని పద్మావతి గార్లు విశ్వబ్రహ్మ ఇండస్ట్రీస్ (చీరాల, ప్రకాశం జిల్లా), సాయంత్రం 4గంటలకు బ్రహ్మరథోత్సవం -బ్రహ్మరథ నిర్మాతలు: వంకమర్రి కీ.శే మార్తల వీరారెడ్డి గారి జ్ఞాపకార్ధం వీరి దత్తపుత్రుడు వెంకటరెడ్డికి సన్మానం, బ్రహ్మరథ పుణ:నిర్మాణ దాతలు:బూదగిరి వాస్తవ్యులు శ్రీ బి.యస్ రాజగోపాలాచార్యులు గారికి సన్మానం, బ్రహ్మరథోత్సవ తాత్కాలిక ఉభయదాతలు: కీ.శే మునగా శింగరయ్య శ్రేష్టి, మునగా సుబ్బారావు శ్రేష్టి, మునగ వెంకటరత్నం, బ్రహ్మరథమునకు అలంకరణ దాతలు: నందిని స్వీట్స్ అండ్ బేకరి, రేపల్లి కన్నా అండ్ బ్రదర్స్, కొత్తబస్టాండ్ ఎదురుగా కర్నూలు, రాత్రి 8గంటలకు హరికథా కాలక్షేపము శ్రీమతి కె.ప్రమీళ భాగవతారిణి, తదనంతరం గజవాహనోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలు చేపట్టి ఈ వారం రోజులు పూజలు అందుకున్న బ్రహ్మంగారు గోవిందమాంబ స్వామి మాడ వీధుల్లో రథంపై కనుల పండుగగా ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. రథోత్సవానికి పూజకు ఆహ్వానించిన జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీలు ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ రథోత్సవానికి ప్రత్యేకంగా పూజలు చేపట్టిన మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణ, జిల్లా డీఎంహెచ్ఓ నాగరాజు, దివంగత మఠాధిపతుల కుమారులు వెంకటాద్రిస్వామి, వారి తమ్ముళ్లు, మారుతీ మహాలక్షుమ్మ కుమారలు, ఈశ్వరదేవి మఠాధిపతులు శ్రీవీరశివకుమార్ స్వామి, మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్‌తో పాటు తహసీల్దార్ ఈశ్వరయ్య, జడ్పీటిసి రామగోవింద రెడ్డి, మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీఓ వెంగ మునిరెడ్డిలు పూజలో పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కాశినాయన : కాశినాయన మండలంలో 137 వ మే డే సందర్భంగా కార్మికులు ఆటో డ్రైవర్ల తదితరులతో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదురు సుబ్బారెడ్డి జెండా ఎగురవేసి స్వీట్లు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు ఎదురు సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత 136 సంవత్సరాలుగా కార్మికుల కోసం ఏఐటీయూసీ ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందని కొనియాడారు కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రత్యేక కార్మిక రైతు వ్యతిరేక నిర్ణయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు అలాగే ప్రపంచ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనేక సంవత్సరాలు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ భవిష్యత్తులో రాబోయే ప్రమాదాలు ఎండగట్టాలని ప్రభుత్వాలకు తగిన విధంగా కార్మిక, కర్షక, రైతులందరూ ఏకమై బుద్ధి చెప్పడానికి సన్నద్ధం కావాలని మేడే సందర్భంగా తెలియజేస్తూ మేడే ఉత్సవాలను జరుపుకోవడంతోపాటు కార్మిక సంఘాలు ఏకం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కాశినాయన కార్యదర్శి ఎదురు చిన్నచిన్నారెడ్డి , ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జీవన్ సహాయ కార్యదర్శి రాజు ఆటో డ్రైవర్ యూనియన్ మండల కార్యదర్శి కుమార్ ఎల్లారెడ్డి పుల్లారెడ్డి నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండ రామస్వామి దశమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వల్లూరు : శ్రీ కోదండరామ స్వామి దశమ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహకులు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వల్లూరు ఉన్నత పాఠశాల నందు వెలసిన శ్రీ కోదండ రామస్వామి ఆలయ దశమ వార్షికోత్సవ కార్యక్రమం ఈనెల 3తేదీన బుధవారం చేస్తున్నట్లు తెలిపారు. స్వామివారికి ఉదయం నుంచి పాలాభిషేకం, పుష్పాభిషేకము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ సందర్భంగా 6 పళ్ళు విభాగం వృషభ రాజుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకులు తెలిపారు. మూడవ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుండి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందస్తుగా వృషభ రాజుల యజమానులు రూ 500 ఎంట్రీ ఫీజు కట్టి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ 30000 , రెండవ బహుమతి రూ 25000,మూడవ బహుమతి రూ 20000 , నాలుగో బహుమతి రూ 15000,ఐదవ బహుమతి రూ 10000,ఆరో బహుమతి రూ 8000,ఏడవ బహుమతి రూ 5000 , 8వ బహుమతి రూ 3000 అందజేస్తామని తెలిపారు.

ఘనంగా మేడే

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత వైఎస్ మధురెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు చలపతి, ఉపాధ్యక్షుడు, నారాయణ, చంద్ర, ప్రసాద్, రామాంజనేయులు, భాస్కర్ పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో

పులివెందుల పట్టణంలో ఎస్ఎ గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌లో సోమవారం సిఐటియు నాయకురాలు సలీమా, గఫూర్‌ల ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. అలాగే పుచ్చలపల్లి సుందరయ్య 110వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మేడే విశిష్టతను సలీమా, గఫూర్‌లు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాలు సుధ, పద్మ, విద్యుత్ యూనియన్ ఆయకులు హరినాధరెడ్డి, సిఐటియు నాయకులు చిన్ననరసింహులు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లెలో సోమవారం భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు, చల్లా బాలాజీల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి కార్మికుల హక్కుల గురించి నాయకులు వివరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రమణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓబులేసు, దస్తగిరి, నాగేశ్వరరావు, బాబు, ఆంజనేయులు, జమాల్‌బాషా, సుబ్బారావు, చలపతి, శ్రీనివాసులు, నాగమల్లయ్య, నాగేంద్ర, బాలగంగులు, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, రామాంజేయులు, శేఖర్, సుందరం తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే డ్రైవింగ్ లైసెన్స్

విశాలాంధ్ర - కమలాపురం : ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే డ్రైవింగ్ లైసెన్స్ సులువుగా పొందవచ్చునని కడప బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రకాష్ తెలిపారు. కమలాపురం పట్టణంలో సీడ్ ఆర్థిక సహకారంతో అభయ ఫౌండేషన్ మరియు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా చేపట్టిన 15 మంది నిరుద్యోగ యువతకు ఉచిత డ్రైవింగ్ నేర్చుకున్న వారికి శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమంలో లైసెన్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లో మెళకువలు నేర్చుకొంటే ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వీలుంటుందన్నారు. డ్రైవింగ్ శిక్షణ నిరుపేద యువతకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన అభయ ఫౌండేషన్ వాడిని అభినందించారు. ఉచిత శిక్షణలో మొదటి విడతలో 15 మంది లైసెన్సులు పొందడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో జూటూరు విజయ్, కుమార్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

శ్రమైక జీవుల పోరాట ఫలితమే మేడే

విశాలాంధ్ర-పులివెందుల: శ్రమైక జీవుల పోరాట ఫలితమే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవమని వాల్మీకి సంఘం డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి అన్నారు. పులివెందుల పట్టణంలో సోమవారం మేడేను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు కులమతవర్గ విబేదాలు ఉండవని వారికి కష్టమొక్కటే తెలుసు అన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్నా కార్మికుల వారి బతుకులు మాత్రం మారలేదన్నారు. నేటికి చాలా మంది కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వీరి జీవన విధానాలను మార్చాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బేల్దార్ల సంఘం అధ్యక్షుడు చలపతి, సన, వైసీపీ నాయకులు, వీరా, బిల్డింగ్ మెటీరియన్ యజమాని మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర- లింగాల: లింగాల పంచాయతీ పరిధిలో సోమవారం రాములోరి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ప్రాచీన కాలంనాటి కోదండరామస్వామి ఆలయాన్ని పునరుద్ధరించారు. అనంతరం ఆలయంలో నూతనంగా సీతారామలక్ష్మన ఆంజనేయ విగ్రస్త కార్యక్రమానికి గ్రామపెద్దలు అంకురార్పణ చేశారు. తొలిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు మంగళ, బుధవారాలల్లో కూడా నిర్వహిస్తామన్నారు. రెండోరోజు మంగళవారం దేవతా మూర్తుల వేషధారణలతో బృందావనం కాలనీ వారి నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. అలాగే బుధవారం బండలాగుడు పోటీలు, అదే రోజు రాత్రికి సంగీత విభావరి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమాలల్లో భక్తులు విశేష సంఖ్యల పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను తిప్పికొట్టాలి :ఏఐటీయుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను తిప్పి కొట్టాలని ఎఐటీయుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి. రాధాకృష్ణ, ఏరియా కార్యదర్శి ఎం.గంగాధర్ పిలుపునిచ్చారు. సోమవారం 137 వ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు చిందించిన రక్తానికి త్యాగనిరతికి సంకేతం మేడే అన్నారు. సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు.టోల్గేట్ వద్ద టి. రాధాకృష్ణ, పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు చెన్నయ్య, రైల్వేస్టేషన్ దగ్గర హమాలీ సంఘం నాయకులు రమణ, రాఘవరాజపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏ మురళి మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు.స్వీట్లు పంచిపెట్టారు. అంగనవాడి యూనియన్ నాయకురాలు సరోజమ్మ, నిర్మల, శోభ, ఈశ్వరమ్మ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి నాగమ్మ,భవన నిర్మాణ సంఘం నాయకులు మల్లికార్జున, పల్లెపు నరసింహులు, మధ్యాహ్న భోజన పథకం నాయకురాలు జయమ్మ,స్వచ్ఛ భారత్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దాసరి జయచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వడ్డి జయసింహ తదితరులు మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికులు చిందించిన రక్తతర్పణమే మేడే: సిపిఐ, ఏఐటీయూసీ

విశాలాంధ్ర-రాజంపేట : ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో సివిల్ సప్లై అమాలి యూనియన్ నందు సోమవారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు, స్థానిక తాసిల్దార్ కార్యాలయ, అప్పి ఆటో. లగేజీ ఆటో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవరణంలో కార్మికులతో కలిసి మే డే జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ మాట్లాడుతూ వేలాదిమంది కార్మికుల రక్తంతో ఏర్పడినదే మే డే, అని వారు పేర్కొన్నారు. తర్వాత అంబేద్కర్ రాజ్యాంగం ఫలమే ఈరోజు భారతదేశంలో ఎనిమిది గంటల పని దినం అని ఆయన అన్నాడు. కనుక ప్రపంచ వ్యాప్తంగా కార్మికులకు పెద్ద పండగ ఈ ప్రపంచ కార్మికుల దినోత్సవం. అందరూ ఏకమై బిజెపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఏఐటిసి నాయకులు నాగేష్ రావు. బ్రహ్మం. వెంకటేష్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు కోదండరాం. సూరి. ప్రసాద్. చౌటప్ప. రాములు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలి:ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అమరవీరుల స్ఫూర్తితో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ పిలుపునిచ్చారు.సోమవారం 137 మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగంపేటలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి మాట్లాడుతూ ఏఐటియుసి దేశ వ్యాప్తంగా బలపడడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వణుకు పుట్టిందన్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పేరుతో కార్మికులకు జీతాలు చెల్లించకుండా ప్రమోషన్లు ఇవ్వకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నిప్పులు చెరిగారు. తుమ్మల రాధాకృష్ణ ఏఐటియుసి జెండా ఊపి మోటార్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మునిశేఖర్, లక్ష్మీనారాయణ, దినేష్, హరి, కృష్ణచైతన్య, మణికంఠ, వెంకటేష్, బాలు, రమణారెడ్డి, సలీంభాష, మంగంపేట మైనింగ్ వర్కర్స్ నాగరాజు,రమణ, నారాయణ, లక్ష్మయ్య సుబ్రమణ్యం, పూర్ణ, సుబ్రమణ్యం, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సుదీర్ఘ పోరాట ఫలితమే ప్రపంచ కార్మికుల దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పలు రంగాల కార్మికులందరికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియో జకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుభా కాంక్షలు తెలిపారు.కార్మికుల మహోద్యమంలో నాడు శ్రమ దోపిడీపై పెట్టుబడి దారుల నిరంకుశ వైఖరిని నిరసిస్తూ చేసిన పోరాట ఫలితమే నేడు ప్రపంచ దేశాల కార్మికుల దినోత్సవంగా జరుపు కొంటున్నారని.శ్రమ శక్తి అణిచివేతకు బానిస బతుకుకు పోరాటం ద్వారా స్వస్తి పలికి పోరాడి విజయం సాధించుకొన్న గొప్ప చారిత్రక దినం మేడే అంటూ.ప్రపంచ కార్మిక సోదర, సోదరీ మణులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం ధరలు అమాంతంతంగా పెంచి కార్మికులకు చేతి నిండా పని కల్పించడంలో విఫల మైందని, కార్మికులను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ పెట్టిన సంక్షేమ పథకాలు రద్దు చేయడం తగదని, కార్మికుల సంక్షేమ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైన అన్నారు.

పోరాటాల పధకాన్ని ఎత్తిచూపడమే మే డే: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పీలేరు : పోరాటాల పధకాన్ని ఎత్తిచూపడమే ఏఐటీయూసీ ఉద్దేశ్యమని అదే కార్మికుల విజయమే మే డే అని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లిఏఐటీయూసీ లి ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక సంఘాల తరపున మే డే ని ఏఐటీయూసీ (విశాలాంధ్ర,) కార్యాలయం ముందు ఎగురవేసి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు మేడే జెండాను సీనియర్ నాయకులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీలేరు మండల ఏఐటీయూసీ అధ్యక్షులు రాంప్రసాద్,మండల అధ్యక్షురాలు రత్నమ్మ,కార్యదర్శి యశోద, శ్రీరాములు, రెడ్డెమ్మ మరియు హమాలీలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీలు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కార్యక్రమం సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సోమవారం సివిల్ సప్లై గోడౌన్ వద్ద 137వ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలకు మేడే దిక్సూచి అన్నారు. నలభై ఏళ్ళకు పైగా గోడౌన్లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల పొట్టలు కొట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పని భద్రత కల్పించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం హమాలి వర్కర్ సీనియర్ నాయకులు ఫరీద్, సురేష్, ఆరిఫ్, షఫీ, దర్బార్ పాల్గొన్నారు.

బాబాయి హంతకుడు జగనాసురుడు:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట : వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి ఓ చాకచక్యమైన క్రిమినల్ అని, తనతో ఉన్న వారిని ప్రలోభ పెట్టి., వారిచే నేరాలు చేయించి చేయి దులుపుకుంటారని, సొంత బాబాయి హత్యకు అండగా నిలబడిన హంతకుడు జగన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆరోపించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవినీతిని ఎండగడుతూ జగనాసురుడు అనే 10 తలలు చిత్రం ఉన్న పత్రాన్ని చూపిస్తూ జగన్ రెడ్డి పాల్పడిన అవినీతి, అక్రమాలను ఎండగడుతూ పత్రంలో ఉన్న ఒక్కొక్క తలను చింపుతూ వినూత్న పద్ధతిలో నిరసన తెలియజేశారు. మహిళలపై నేరాలకు పాల్పడిన ఐదుగురు ఎమ్మెల్యే, ముగ్గురు ఎంపీలను ఎన్నికల రంగం లోకి దించారని, జగన్ రెడ్డి కీచక పాలనలో రాష్ట్రంలో ప్రతి ఎనిమిది గంటలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతోందని జగన్ ఒక స్త్రీ వ్యతిరేకి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, మిరియాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించిన జడ్జ్

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు బార్ అసోసియేషన్ భవనాన్ని నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కె.లతా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, సెక్రటరీ జి.సుబ్బరామయ్య, ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, ఏజిపి షమీ ఉల్లా ఖాన్, సీనియర్ న్యాయ వాదులు మల్లికార్జున, ఏవి సుబ్రహ్మణ్యం, ఆనంద్ కుమార్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరం పరిష్కరించడమే స్పందన కార్యక్రమం లక్ష్యం

- స్పందనలో అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ప్రజాసమస్యలను సత్వరం పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సూచించారు.సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా నలు మూలల నుంచి వచ్చిన అర్జీదారుల విజ్ఞప్తులను కలెక్టర్ స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డీఆర్ ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మలు పాల్గొన్నారు. స్పందనకు ప్రజల నుండి అందే అర్జీలను నిశితంగా పరిశీలించి, ఆ అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఒకే సమస్యపై పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాలు చుట్టూ

తిప్పుకోవడం సరి కాదన్నారు. సమస్యను మన స్థాయిలో పరిష్కరించలేనప్పుడు అర్జీదారానికి వివరంగా తెలియపరచాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులు అంతా కొంత సమయం కేటాయించాలన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాధ్ నాయక్ పిలుపు

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్ పిలుపునిచ్చారు.సోమవారం నాడు సుండుపల్లి పట్టణ కేంద్రంలో ఉండే బస్టాండ్ కూడాలి వద్ద ఏఐటియుసి మండల నాయకత్వం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు తులసి, సుజాత, సంధ్య, బిందు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అరుణ్ లు మాట్లాడుతూ అనేక త్యాగాలు పోరాటం చేసి ప్రజానీకం సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలని బిజెపి ప్రభుత్వం విధ్వంసం చేసి ప్రైవేట్ వ్యక్తులకు శక్తులతో కట్టబెట్టే ప్రయత్నాలు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. కార్మిక చట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్పు చేసి కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధానాన్ని తీవ్రతరం చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం తమ హక్కులను కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ పార్టీ పల్లం నాగేంద్ర, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర నాయక్ అఫ్రిద్, రైతు సంఘం నాయకులు మల్లిరెడ్డి, నాయకులు నవీన్, జనసేన నాయకులు రామా శ్రీనివాసులు, కాపు సంక్షేమ సంఘం నాయకులు రమణ, దళిత నాయకుడు రమణ, పంచాయతీ రెవెన్యూకార్మికులు అంగన్వాడి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

కురవకుల అభివృద్ధికి దోహదపడదాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర కురువల అభివృద్ధికి దోహదపడదామని కురవకుల రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లైన్ నాగేశ్వరావు పేర్కొన్నారు. సోమవారం మదనపల్లి మార్గంలోని మదనపల్లి గోవిందు కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మదనపల్లి మార్గంలోని సుధా కళ్యాణమండపం దగ్గర జిల్లా కురవకుల అభివృద్ధి కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ 14వ తేదీన సమావేశమై జిల్లా అభివృద్ధి కమిటీకి కమిటీలో పాల్గొని అభి వృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డన్న, చౌడయ్య, ఈశ్వరయ్య, సుధాకర్, గోవిందు, మురళి, నాగయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని తాహశీల్దారు బి రామమోహన్ పేర్కొన్నారు.సో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కట్టుబడి పనిచేయా లన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిం చాలని సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు పరిష్కా రంలో ఎక్కడ ఎలాంటి అకతవకలకు పాల్పడరాదన్నారు. ఫిర్యా దులను పెండింగ్ లో ఉంచకుండా త్వరితిగతిన పరిష్కరించా లన్నా రు. పంచాయతీలవారీగా ప్రజా సమస్యలపై విఆర్ఓ లను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు మానస, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మండల సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, విఆర్ఓ లు, కంప్యూటర్ ఆపరేటర్ పి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో పోరాడాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర - రాజంపేట: కార్మికుల హక్కుల కోసం, ప్రైవేటీకరణ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు మేడే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, గాలి చంద్ర, సిపిఐ నాయకులు మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం రాజంపేట పట్టణంలో 137వ మేడే వేడుకలను ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. పోరాటం చేసే ప్రజల మధ్య మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాల కోసం విద్వేషాలను పెంచి ప్రజా హక్కులను కాలరాస్తున్నారని, తమ హక్కుల కోసం కార్మిక కర్షకులు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుమునుపు భవన నిర్మాణ రంగం కార్యాలయం వద్ద మే డే జెండాను ఆవిష్కరించి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. మహేష్, ఎం ఎస్. రాయుడు. సికిందర్, శివయ్య, నన్నే సాహెబ్, ఇ. రమణ, వెంకట సుబ్బయ్య, మొహమ్మద్ హుస్సేన్, పి. సుబ్రమణ్యం, బ్రహ్మయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి ఎంఈఓ గా బాలాజీ నాయక్

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి మండలం విద్యాశాఖ అధికారిగా బాలాజీ నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం రాయచోటి మండల విద్యాశాఖ కార్యాలయం నందు బాధ్యతలను స్వీకరించారు.అయన గతంలో పీలేరు మండల విద్యా శాఖ అధికారి గా బాధ్యతలు నిర్వహించారు.బదిలీపై రాయచోటి కి రావడం జరిగింది. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ అన్ని విధాలుగా మండలంలోని విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండల పరిధిలోని విద్యా వ్యవస్థలో ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయ సిబ్బంది సహకారాలు అందించాలని కోరారు.అనంతరం పలువురు ఉపాధ్యాయ సాంఘ నాయకులు,ఉపాధ్యాయులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వేసవిలో నీటి సమస్యలపై చర్యలు చేపట్టండి

సర్వసభ్య సమావేశంలో మండల ఉపాధ్యక్షులు నాగరాణి .శివశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : ప్రస్తుత వేసవి సీజన్లో ఎండలు ఎక్కువ తీవ్రతగా ఉన్నందువలన గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ఉపాధ్యక్షులు నాగరాణి .శివశంకర్ రెడ్డిలు తెలిపారు. స్థానిక ఎంపీడీవో సభ భవనంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం మండల ఉపాధ్యక్షులు నాగరాణి. శివశంకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాలలో వేసవి సమయం వచ్చిందని తాగునీటి సమస్య లేకుండా అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నదని రైతులందరికీ కావాల్సిన విత్తనాలను. ఎరువులను అందుబాటులో ఉంచాలని వారు అన్నారు. భూ రీ సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ఆయా గ్రామాల రైతులు అధికారులు దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం చేస్తామని తాసిల్దార్ సత్యానందం అన్నారు. ప్రజాప్రతినిధులు కు సచివాలయ సిబ్బంది సహకరించడం లేదని సభా దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకు వెళ్ళగా ఈ విషయంపై ఎంపీడీవో హైదర్ వల్లి స్పందిస్తూ గ్రామ సచివాలయ సిబ్బంది సహకరించాలని ఆయన సూచించారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులు అనేకమంది సాగు చేసుకుంటున్నారని సబ్సిడీలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వైఎస్ సత్యానందం. ఎంపీడీవో హైదర్ వల్లి. డిటి అరవింద్ కిషోర్. మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి జడ్పిటిసి మాసన్న వెంకటరమణ మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ జి జనార్ధన్ రెడ్డి. అధికారులు ఎంఈఓ రామకృష్ణుడు .ఏపిఎం రెడ్డమ్మ. హౌసింగ్ ఏఈ ప్రసాద్. ఈవోపీఆర్డీ ఉషారాణి. హార్టికల్చర్ హెచ్ ఓ నాగమణి. మండల వ్యవసాయ అధికారి నాగమణి. సర్పంచులు వెంకట్ రెడ్డి మునీర్ భాష రామాంజనేయులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

మే డే ఉత్సవాలు

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: మదనపల్లి రెండవ ఆర్టీసీ డిపో వద్ద 137 వ మేడే పతాకాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ తో కృష్ణప్ప పతాకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా జరిగినటువంటి మేడే ఉత్సవ ంలో మాట్లాడుతూ చికాక నగరంలో 1886లో జరిగినటువంటి కార్మికుల సమావేశంలో నాటి పాలకులు జరిపినటువంటి కాల్పుల్లో ఎనిమిది మంది కార్మికులు తమ ప్రాణాలను పోగొట్టుకొని తెల్లచొక్కా ఎర్రబడితే రక్తంతో తడిసిన చొక్కాను చేతగూని ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు దత్తా అని నాడు ప్రతిధ్వనించిన నినాదం ప్రపంచంలో కార్మికులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం జరిగింది నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్నారని కార్మికులు కార్మిక నాయకులు పోరాడి సాధించుకున్న చట్టాలు 44 కార్మిక చట్టాలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు కోడలుగా విభజించి కార్పొరేట్ శక్తులైన ఆదానే అంబానీ అనుకూలంగా కార్మికులను దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కార్మిక రాజ్య స్థాపన కోసం కార్మికులు ఏకితాటిపై రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సి ఆనందబాబు మధు రమణ సురేష్ గణపతి నాగరాజు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్

జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కెపివి సుబ్బయ్య జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. సుధాకర్ రెడ్డి ,ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి సమాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి లో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మరియు సిబ్బందికి అన్నదానం చేయాలని నిర్ణయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి . బాలాజీ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గౌరవంగా తప్పుకోవడాని సిద్ధమే

ఎంఎంసి డైరెక్టర్ డాక్టర్ బి.వెస్లీ వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె: ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ నియామకంలో కోర్టు తీర్పులకు లోబడి నూతన డైరెక్టర్ నియమించాలి కానీ క్రిస్టియన్ కమ్యూనిటీ మనోభావాలను కాపాడవ లసిన బిషప్ ఏకపక్ష నిర్ణయాలు ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ కు ఇబ్బందిగా మారాయని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి.వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ పై పూర్తి హక్కులు ఆరోగ్యవరం వరానికే వున్నాయని ప్రభుత్వానికి కాని, బిషప్‌కు కాని లేవనే విషయాన్ని సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో స్పష్టం చేశారు. ఆరోగ్యవరం మెడికల్ సెంటర్పై ఆధిపత్యం కోసం అడ్డదిడ్డంగా కుట్రలు పన్నుతున్నారని, గౌరవంగా తాను తప్పుకోవడానికి ఎప్పుడూ సిద్దమే అనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించారు. కోర్టు తీర్పులకు లోబడి నూతనంగా డైరెక్టర్ నియమించాలని పేర్కొన్నారు. కొంతమంది అల్లరి మూకలు ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వద్ద అలజడి సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నాలు అందరికి తెలిసిందే అన్నారు. ఆరోగ్యవరం వద్ద పోలీసు భద్రతా అవసరం వుందని, దీనిపై పోలీసు శాఖ వారికి లేఖ రాస్తామని వివరించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వివాదాలకు నిలయంగా మారడం భాదకరమని ఆవేదన చెందారు.

స్థానిక సమస్యలు పరిష్కరించడమే వైసిపి లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలోని స్థానిక సమస్యలు పరిష్కరించడమే వైసిపి లక్ష్యం అని మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు మేజర్ గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ తోట శివసాయి పేర్కొన్నారు.సోమవారం కోడూరు అరుంధతివాడను సందర్శిం చారు. స్థానిక వైసిపి నాయకులు డివి రమణ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకుపోయి వివరించారు.ఈ సంధర్భంగా ద్వజారెడ్డి, శివసాయి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పరిశుభ్రతకు, పారిశుధ్యానికి,తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు.సిపిఐ నాయకులు కార్యకర్తలు మల్లు కృష్ణారెడ్డి, సింగమాల వినోద్ కన్నా,దామర్ల సిద్ధయ్య, డివి రమణ అనుచర బృందం,నగిరిపాటి మణి పాల్గొన్నారు.

వైసిపి ప్రముఖ నాయకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైసిపి ప్రముఖ నాయకులు మండల పరిషత్ ఉపాధ్య క్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు మేజర్ గ్రామ పంచా యతీ ఉపసర్పంచ్ తోట శివసాయి, మల్లు కృష్ణారెడ్డి లకు సోమవారం కోడూరు అరుంధతివాడలోని ఆలయం వద్ద అరుంధతీయుల అధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి వీరాభిమానాన్ని చాటుకున్నారు.మీకు మేము అండగా ఉంటామని ద్వజారెడ్డి, శివసాయి, కృష్ణారెడ్డి చెప్పడంతో స్థానిక అరుంధతీయులలో ఉత్సాహం పెల్లుబికింది.డివి రమణ, సింగమాల వినోద్ కన్నా, దామర్ల సిద్ధయ్య, నగిరిపాటి మణి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేలి లో సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ (సిఐటీయు) చిట్వేలి మండల కమిటీ ఆధ్వర్యంలో, 137 వ మేడే ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి స్థానిక తహసిల్దార్ ఆఫీసు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతర సిఐటీయు జెండాను ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సిఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు అధ్యక్ష కార్యదర్శులు కె.నాని, యదురూరి సుజాత, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొజ్జ శివయ్య, కె.శివనందు, ఒలిమి నాగయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మ్యాక్సీ అండ్ ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తిని చాటిచెప్పిన దినం కార్మిక దినోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: శ్రమశక్తిని చాటిచెప్పిన దినమే కార్మిక దినోత్సవం అని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు.సోమవారం మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గాలివీడు బస్టాండు ఆవరణంలో జండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఆనాడు చికాగో నగరంలో ప్రారంభమైన పోరాటం నేడు ఎర్రజెండాగా మారి మనకు కార్మిక చట్టాలను తెచ్చిపెట్టిందన్నారు.అలాంటి కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతీఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారన్నారు.ప్రతీ కార్మికునికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని లాభాలను సమకూర్చాలని కోరారు.

గడపగడప సమస్యలను పరిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్రంకొండ మండలం సంగాసముద్రం ఎల్లుట్ల టీ పసలవాండ్లపల్లి గ్రామాలలో ఇటీవల గడపగడప కార్యక్రమం ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి దృష్టికి వచ్చిన సమస్యలను సోమవారం ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంఘసముద్రం ఎల్లుట్ల టి పసలమల్లపల్లి గ్రామాలలో అధికారుల సమక్షంలో సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అపరిష్కృత ఫిర్యాదులపై సంబంధించిన గ్రామాల్లో పర్యటించి స్థానిక నాయకులతో కలసి చర్చించి, వివిధ ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించారు

ఘనంగా మే డే

విశాలాంధ్ర- కొత్తకోట: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను సోమవారం బి.కొత్తకోట పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక పిటిఎం రోడ్డులో గల పార్టీ నాయకులు ఎస్ మనోహర్ రెడ్డి పతాకాన్ని ఎగరవేశారు అనంతం మేడే అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నియోజకవర్గం సమితి అధ్యక్షులు ఎస్ సలీం భాష మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం అష్రఫ్ ఆల్లీ ఎస్ అనుబంధ కార్మిక సంఘం నాయకులు హెచ్ సెమీవుల్ల జి రఘునాథ్ కె రామాంజులు డి నారాయణస్వామి కె రమేష్ రెడ్డి డి ఆంజనేయులు కే వెంకటరెడ్డి ఎస్ జవహర్ బాబు గంగులప్పా దుమ్ము బాబు కే బాలకృష్ణ ఎస్ గఫూర్ కే బలరాంరెడ్డి రమణ ఎస్ జంగాలప్ప రెడ్డప్ప ఇమామ్ సాబ్ రాము తదితరులు పాల్గొన్నారు

కార్మికులు చిందించిన రక్తతర్పణమే మేడే: సిపిఐ.ఏఐటీయూసీ

విశాలాంధ్ర-చిట్వేలి : ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం గవర్నమెంట్ హాస్పిటల్ నందు సోమవారం ఉదయం 11 గంటలకు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్ స్థానిక ఆసుపత్రి ఆవరణంలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐటీయూసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్ చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారంటే ఆనాడు కార్మికులు చిందించిన రక్తతర్పణమే. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను ఉల్లంఘిస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, కార్మికుల పొట్ట కొట్టారు. కనుక దేశంలోని కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయులు వెన్నెముకైన ఉత్పత్తిదారులను ఆదుకోకుండా వారి హక్కులను కాలు రాస్తుండడం సహించరానిది. కనుక అందరూ ఏకమై బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేశం ప్రసాద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, మహేష్, నారాయణ. రెడ్డయ్య. మనోహర తదితరులు పాల్గొన్నారు.

శ్రీనాగారపమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం ముడుంపాడు పంచాయతీ కందలవాండ్లపల్లెలో సోమవారం శ్రీ నాగారపమ్మ తల్లి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్,మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు,మేడా విజయ శేఖర్ రెడ్డిలు హాజరై ప్రతేక పూజలు నిర్వహించారు ఆలయ నిర్మాత కంచన రెడ్డయ్య వారి కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ సుబ్రమణ్యం, రాజాగోపాల్, గాజుల భాస్కర్, శ్యామకూరి జనార్దన్ రాయవరం ఉపసర్పంచ్ ఆకుల శివ, శేఖర్ రెడ్డి, నాగేంద్ర, కంచన శివయ్య,పాముల ఆనంద్, ఆలయ కమిటీ మెంబర్స్, గ్రామ యువత, భక్తులు పాల్గొన్నారు.

జనసేన ఆత్మబంధు యాత్రకి రాజుగుంటలో అశేష ఆదరణ

విశాలాంధ్ర-చిట్వేలి : ఉమ్మడి కడప జిల్లా రైల్వేకోడూరు నియోజక వర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను,ఆశయాన్ని ప్రతి ఇంటికి చేర్చుతూ ప్రతి గుండెను తాకుతూ సాగుతున్న ఆత్మబంధు యాత్ర ఆదివారం సాయంత్రం చిట్వేలి మండలము రాజుగుంట గ్రామంలో దిగ్విజయంగా జరిగింది, మహిళలు ,నాయకులు గ్రామ పెద్దలు, అన్నిటిని మించి యువత యాత్రలో పాల్గొనే నాయకులకు, పూలమాలలు, సత్కారాలు, బాణాసంచా, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు ఎంపీటీసీ నాగార్జున , ఆనాల సునీల్, నానబాల నాగేశ్వరరావు, ఆచారి శంకరయ్య, పుచ్చకాయల శ్రీను, గుత్తి శివయ్య, మోహన్, ప్రసాద్, వెంకట రమణ, మాదినేని కనక రాజు, మాదినేని మల్లికార్జున, బాబు, రాసు సుబ్బారాయుడు, రాజ, రెడ్డయ్య గారి నరసింహులు, నానబాల నాగరాజ, కిట్టయ్య, విశ్వనాథం తదితర గ్రామ పెద్దలను కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కరపత్రములతో ప్రచారం సాగింది, ముఖ్యంగా గ్రామంలోని ఎన్నారైలు లోకనాథ్, నానబాల రఘురామ్,చంద్ర, పసల పురుషోత్తం మద్దూరి శివధన, పసల మహేంద్ర, పసల బాబు, శివ, చిన్నారావు, నాగేంద్ర, విజయ్,ననబాల బాలాజీ, గుత్తి ప్రసాద్, పసల శివ, దినేష్, మదినేని ప్రసాద్, సంతోష్, చిట్టి శంకరయ్యలు రాజుగుంట జన సేన యువత పసల సబ్బు, నానబాల చిన్న రాయల్, కొడిదల రాధా కృష్ణ ,గుత్తి ప్రసాద్, నానబాల శంకరయ్య, కృష్ణ నారాయణ, ప్రసాద్, పవన్, చరణ్, అరుణ్, ఆంజనేయులు, రెడ్డయ్య, శివ, చక్రి, వంశీ, బట్టు, నందకిషోర్ శశిధర్, మదన్, పటం నరసింహ లు ముందు వరసలో కార్యక్రమాన్ని జయప్రదం చేసారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, నల్లంశెట్టి యానాదయ్య, జోగినేని మణి, గంధం శెట్టి దినకర్ బాబు, వరికూటి నాగరాజు, ముద్దపోలు రామ సుబ్బయ్య, గుగ్గిళ్ళ సుబ్బారాయుడు, పగడాల మణి ప్రసాద్,శ్రీకారం ప్రకాష్ , మాదాసు నరసింహ, యద్దల అనంత రాయలు,కంచర్ల సుధీర్ రెడ్డి,సుభాష్ చంద్రబోస్. , మాదాసు శివ,పగడాల శివ, కొత్తపల్లి నాగయ్య, అగ్రహారం పొన్నారెడ్డి, తిమ్మాయ పాలెం,మౌలానా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ, జగన్ లు కార్మిక ద్రోహులు:ఏఐటీయూసీ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లు ఇద్దరూ కార్మిక ద్రోహులని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎల్ నర్సింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 137వ మేడే సందర్భంగా రాయచోటి పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి బంగ్లా సర్కిల్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు పోరాటాలు ద్వారా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను, పనిదినాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు.పనిగంటలను పెంచుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలును ప్రైవేటు పరం చేస్తూ అంబానీ,ఆదానీలకు కారు చౌకుగా అమ్మేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 1 తెచ్చి కార్మిక ప్రజా ఉద్యమాలను అనిచివేస్తున్నారని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు రెడ్డయ్య,గిరిజన సంఘం నాయకులు శంకర, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్ర మ్మ,ఏపీ రైతు సంఘం నాయకులు వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సుదీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీలేరు బండ్ల వంకలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి,పీలేరుమండల అధ్యక్షులు వి. శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామమూర్తి,యువ నాయకులు స్పోర్ట్స్ మల్లి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు.గతంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమం పీలేరు నియోజక వర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. ఈక్రమంలోనే నియోజక వర్గ స్థాయిలో కొన్నిచోట్ల పెండింగ్ ఉన్న గ్రామాల్లో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు.పట్టణంలోని బండ్ల వంక నడివీధిగంగమ్మగుళ్లో దర్శనం చేసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.క్రమంలోనే పీలేరు పట్టణంలోని బండ్ల వంక లో3వ వార్డు,4వ వార్డు ఇంటింటికి టీడీపీ శ్రేణులు వెళ్లి కరపత్రాలు పంచి పెరిగిన నిత్యావసరాలపై అందరికి వివరించి వారి దగ్గర ఉన్న టీడీపీ పార్టీ కార్యాలయం సెల్ నెంబర్ కు మెస్సిడ్ కాల్ ఇచ్చారు.ప్రజా,కార్మిక సంక్షేమం,తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ,నియోజకవర్గంలోకిషోర్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి,పీలేరుమండల అధ్యక్షులు వి. శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామమూర్తి, మాజీమండలఅధ్యక్షులు . అమరనాథ రెడ్డి,పీలేరు పట్టణఅధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి,(కంచిసూరి) మాజీ సింగిల్ విండో చేర్మెన్ వై .రెడ్డెప్ప రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డెమ్మ, ప్రముఖ నాయకులు కొత్తపల్లి శ్రీనాథ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షౌఖత్, . సురేంద్ర, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, పోలిశెట్టి సురేంద్ర,(సాపలసూరి) పురుషోత్తం రెడ్డి, షామియానా జయ చంద్రా రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వసంతల రాజా, బిసి నాయకులు అప్పస్వామి, నియోజకవర్గ ఎస్టీ నాయకులు సురేష్ నాయక్, సురేంద్ర,హనీఫ్, షరీఫ్, అబ్దుల్లా,ఏ .సురేష్, సందీప్,కాంతమ్మ, చంద్ర, రమాదేవి,4వ వార్డు మెంబర్ స్వర్ణ, హేమావతి, ఖాదర్ హుస్సేన్, అంజి, వెంకటరమణ నాయక్, శేఖర,(అరటికాయల), కప్పరం చంద్రయ్య,మోద్దీన్ బాషా,, (బుజ్జు)టీయాన్ టీయూసీ నాయకులు సుబ్బరాజు, వెంకటరమణ, మల్లి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆను బంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

సంపదను సృష్టించేది శ్రమ,సంపదను పోగు చేసేది దోపిడి వర్గాలు

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై అమాలి యూనియన్,ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించు కోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి మున్సిపల్ చైర్మన్ మనూజ రెడ్డి,వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి, డి ఇ శిరీష, ఆర్ ఓ పల్లవి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప గారు,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ పారిశ్రామికరణ నేపథ్యంలో కార్మికులకు 8:00 గంటల పని దినం కోసం 1886 సంవత్సరంలో చికాగో నగరంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుంటే,సమావేశంపై పోలీసు యంత్రాంగం జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆ సంఘటన ప్రపంచ వ్యాపితంగా విస్తరించి దన్నారు. మే 1వ తేదీన కార్మిక దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా జరపాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్ణయించడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటివరకు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు శ్రామిక ప్రజలు మే ఒకటో తారీకును కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు.

అధికారులారా.. జర్నలిస్ట్ కాలనీ సమస్యలు పరిష్కరించలేరా..?

- పిచ్చి మొక్కలతో స్తంభించిన మురుగునీటి కాలువలు - అధ్వాన్నంగా పారిశుద్ధ్యం
- బోరులో నీరున్నా తీరని దాహం - కుంటి సాకులతో కాలక్షేపం చేస్తున్న పంచాయతీ యంత్రాంగం
- ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల దృష్టికి చేరిన పీలేరు జర్నలిస్ట్ కాలనీ సమస్యలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండల కేంద్రంలోని బోడుముల వారిపల్లి పంచాయతీ యంత్రాంగం పారిశుధ్యం పట్ల మాటలతో కాలక్షేపం చేస్తుంది. జర్నలిస్ట్ కాలనీలో మురుగునీటి కాలువలలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. నిరంతరం ప్రజల సమస్యల పట్ల, ప్రభుత్వ కార్యక్రమాలపట్ల వార్తా కథనాలను వెలువరించే జర్నలిస్టులు ఉన్న కాలనీలోనే మౌలిక సౌకర్యాలు లేక సమస్యలపై ఎంపి, ఎమ్మెల్యే ల దృష్టికి వెళ్ళడం స్థానికంగా చర్చనీయాంశమవుతోంది. అయితే కుంటి సాకులతో స్థానిక పంచాయతీ యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. జర్నలిస్ట్ కాలనీలో పారిశుధ్యం పై, తాగునీటి సమస్యలపై పలుమార్లు ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, గ్రామీణ నీటిసరఫరా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా స్పందన లేకుండా కాలయాపన జరుగుతుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెలివెత్తుతున్నాయి. ప్రభుత్వ నిధులతో త్రవ్విన బోరు, బోరులో పుష్కలంగా నీరు, బోరు మోటారు, విద్యుత్ సౌకర్యం ఉన్నా కూడా పైపులైన్ లేకపోవడంతో ఇంటింటికీ తాగునీటి కుళాయి లు లేక నీటి సమస్య జఠిలంగా మారింది. ఇకనైనా సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వీడి సత్వరం పారిశుధ్యం తాగునీటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు జర్నలిస్టు కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

జిల్లాలో మే 10 లోగా హద్దురాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లాలో మే 10 లోగా హద్దురాళ్ళు నాటే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని... ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి రాష్ట్ర సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ జగనన్న భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా హద్దురాళ్ళు పాతే అంశంపై కలెక్టర్లు జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా సర్వే పూర్తి అయిన గ్రామాలలో హద్దురాళ్లను తప్పనిసరిగా పాతించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ప్రతిరోజు ఎన్ని రాళ్లు వస్తున్నాయి, క్షేత్రస్థాయికి ఎన్ని పంపుతున్నారు, ఒక్కరోజులో ఎన్ని రాళ్లు పాతుతున్నారు, ఇంకా ఎన్ని రాళ్లు అవసరం అవుతాయి అన్న విషయాలపై ఆయన సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భుహక్కు- భూరక్ష పథకంలో భాగంగా... మొదటి దశలో రీ సర్వే పూర్తయిన 84 గ్రామాలలో దాదాపు 70 వేలకు పైబడి హద్దురాళ్లు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా సరైన కార్యాచరణ రూపొందించుకొని విజయవంతం చేయాలన్నారు. రీసర్వేకు సంబంధించి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పార్టీషన్, సబ్ డివిజన్ లలో పక్కా వివరాలు రూపొందించుకొని, నాణ్యతగా రీసర్వే పూర్తి చేయాలన్నారు. ఎల్పిఎం సంఖ్య మేరకు ఎన్ని హద్దురాళ్ళు అవసరం అవుతాయో అన్న సంఖ్యను రాష్ట్రస్థాయి అధికారులకు పంపడం జరిగిందని, ప్రస్తుతం జిల్లాకు ఎన్ని రాళ్లు వచ్చాయి, ఇంకెంత అవసరం అన్న విషయంలో పక్కా సమాచారాన్ని రాష్ట్రస్థాయి అధికారులకు పంపాలని సర్వే శాఖ ఏడిని ఆదేశించారు. రీ సర్వేలో.. బై జంక్షన్, ట్రై జంక్షన్ లకు హద్దురాళ్ళు పాతాల్సి వస్తుందని, అలాంటివి ఎన్ని ఉన్నాయన్న వాటిలో పక్కా వివరాలను సమర్పించాలన్నారు. ఒక ఎల్పిఎంలో ప్రతి ట్రైల్ కు ఎన్ని రాళ్లు వస్తాయో సవివరమైన నివేదికను రూపొందించాలని కూడా అధికారులకు చెప్పారు. అనంతరం వివిధ అంశాల్లో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే శాఖ ఏడి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కార్మికులకు పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం మే డే సందర్భంగా ఎర్రముక్కపల్లి సర్కిల్ నందు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప నగర సమితి అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీ నరసమ్మ, శాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ లు పాల్గొని గాలి చంద్ర 137వ మేడే జెండాను ఆవిష్కరించగా సిపిఐ సీనియర్ నాయకులు వేముల ఓబులేసు కేక్ కట్ చేసిన అనంతరం జరిగిన సభలో గాలి చంద్ర, గుంటి వేణుగోపాల్ లు మాట్లాడుతూ కార్మికులు పనిగంటల తగ్గింపుకోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886వ సంవత్సరం మే ఒకటవ తేదీ నా జరిగిన కార్మిక వర్గ పోరాటం లో పోలీసు కాల్పుల్లో పారిన కార్మికులరక్తం నుండి తడిసి ముద్దయి ఎగిరినదే మనఎర్ర జెండా అని అన్నారు.బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి కార్మికులు మరో హక్కుల సాధన కోసం స్వాతంత్ర పోరాటం లాంటి మరో పోరాటం చేయాలని అన్నారు. దేశ జనాభాలో సగం మంది సంపదను సృష్టించేటువంటి కార్మికులేనని అటువంటి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ పరిరక్షిస్తానని వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఉన్న ఉద్యోగాలు ఊడిపోయి నిరుద్యోగులు మరింత మంది పెరిగేటువంటి ప్రమాదం ఉందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడాన్నితక్షణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దశాబ్ద కాలం పాటు దేశవ్యాప్తంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ఆందోళన చేసి 32 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అప్పనంగా ప్రైవేటుపరం చేసి ఆదానికి అప్పజెప్పడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీకార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం తక్షణం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులు కోట్లాదిమంది అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత, కనీస వేతనము, లేదని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ఉద్యోగాన్ని పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లైన ఆశా,అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులుగా గుర్తింపు లేదని వారిని కార్మికులుగా గుర్తించి సామాజిక భద్రతా చట్టం ప్రకారం ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలను కల్పించి ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఒక కార్మికుడు కుటుంబం జీవించాలంటే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 137వ మే డే వేదికపై నుండి ఉద్యమానికి ప్రతిజ్ఞ చేసి భవిష్యత్తులో జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు ఉంచి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాల్సినటువంటి అవసరం ఉందని కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు, ఆటో యూనియన్ నాయకులు హుస్సేన్,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శోభారాణి, నిర్మల ప్రియదర్శిని, నిర్మల ,పార్వతి, సుభద్ర పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీ సెట్ 2కే23 కి విశేష స్పందన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలల,కే ఎల్ ఎం మహిళా ఇంజినీరింగ్ కలాశాల సంయుక్త ఆర్వ్యంలో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహించిన కేజీసెట్ 2కె23 మొదటి రోజు రాయలసీమలోని వివిధ జిల్లాల నుండి 967 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. సోమవారం ఉదయం మరియు మధ్యాహ్నం రెండు విడతల్లో నిర్వహించగా పరీక్ష దాదాపుగా 967 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. ఇదే తరహాలోనే రాబోయే మూడు రోజులలో జరుగుతుందని, ఎవరైనా ఈ 2కె23 రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఉంటే స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోని పరీక్ష హాజరు కావచ్చునని ఈ సదవకాసన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కేజీ సెట్ 2 కే 23 ఏపీ ఎంసెట్ తరహా లో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించడం జరిగిందనీ, ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థిని విద్యార్థులకు రాబోయే ఎంసెట్ పరీక్ష పట్ల విద్యార్థులకు మంచి అవగాహనతో పాటు, అనుభవం కలుగుతుందని కేజీ సెట్ 2కె23 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో వసతులు పట్ల సంతోషం వెలిబుచ్చారు. కే జి సెట్ 2కె23 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల విశేష స్పందన సంధర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుచూ విద్యార్థులకు మరియు వారి యొక్క తల్లిదండ్రులకు కృత్జతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ట్రేసరరీ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ గారు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ వీ ఎస్ ఎస్ మూర్తి , కే ఎల్ ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏంవి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, కే జి సెట్ 2కె23 కన్వీనర్ టి. కిషోర్ కుమార్, డీన్ అడ్మిషన్స్ కమిటీ కె. రామ మోహన్ రెడ్డి, కేజీసెట్-2కె23 కార్య నిర్వాహక సిబ్బంది, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఏరియా సమితి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

విశాలాంధ్ర-బద్వేల్ : నయా ఉదారవాద ఆర్థిక విధానాలను త్రిప్పికొట్టండి. సామ్రాజ్యవాద శక్తుల, కార్పొరేటుశక్తుల అనుకూల విధానాలను వ్యతిరేకించండి. కార్మిక చట్టాలను కాలరాస్తే ఖబర్దార్ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ హెచ్చరించారు. 'మేడే' ప్రపంచ కార్మికలోకానికి ఉత్తేజాన్నిచ్చిన స్ఫూర్తిదాయకమైన రోజు. ఆనాటి త్యాగధనుల స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకోసం పోరాటాలకు పునరంకితమయ్యే రోజు మేడే. ఈ సందర్భంగా మన దేశంలోని కార్మికుల స్థితిగతులను సమీక్షించుకొని తక్షణం కార్యాచరణను రూపొందించుకోవలసిన అవశ్యకత మన ముందు ఉందన్నారు.ప్రస్తుతం మన పాలకులు సామాన్య ప్రజల, కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి సామ్రాజ్యవాదులకు, కార్పొరేటు కంపెనీలకు ఊడిగం చేస్తున్నారు. సహజవనరుల మీద కార్పొరేటు. కంపెనీలకు గుత్తాధిపత్యం ఏర్పడడం మూలంగా, పెట్రోలు, గ్యాస్, విద్యుత్ మరియు నిత్యావసర వస్తువుల ధరలు సైతం అడ్డు అదుపూ లేకుండి పెరిగి ప్రజల ఆర్థిక స్థితిగతులను తారుమారు చేస్తున్నవి. ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించి, కేక్ కటింగ్ లు, మిఠాయిలు పంచి, అనంతరం సిపిఐ పార్టీ ఆఫీసు నుండి కార్మిక ప్రదర్శన ర్యాలీగా నాలుగు రోడ్ల సర్కిల్లో సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి.రమణ ఏరియా అధ్యక్షులు జివిల్ నరసింహ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి కార్యదర్శి చంద్రమోహన్ రాజు సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు ఏఐటీయూసీ ఏరియా నాయకులు ఈ నాగేష్ సిపిఐ గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్ మరియు ఏఐటీయూసీ పట్టణ నాయకులు రేనాటి శీను పాండు సుబ్రహ్మణ్యం నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి మరియు మున్సిపల్ కార్మికులు మల్లికార్జున వెంకటసుబ్బయ్య జెవి రమణ మినీ లారీ కార్మికులు రవీంద్ర ఆటో కార్మికులు మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

పీలేరు ఎస్ఈబి స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర-పీలేరు: ఎస్ఈబి డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ టీ విజయ శేఖర్ పీలేరు ఎస్ఈబి స్టేషన్ ను ఆకస్మికంగాసోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు, రికార్డులు పరిశీలించారు మరియు నాటు సారా తయారీ, విక్రయాలు, అక్రమ మద్యం జాడ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పదే పదే కేసులలో పట్టు బడితే పీడి ఆక్ట్ కేసు లు పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎస్ఈబి సీఐ వై .గురు ప్రసాద్, ఎస్ఐ.లక్ష్మి నరసయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దానగుణం చాటిన గ్యారంపల్లి ఎంపీటీసీ

విశాలాంధ్ర-పీలేరు: గ్యారంపల్లి ఎంపీటీసీ.సూర్యనారాయణ రెడ్డి కుమారుడు కృపాకర్ రెడ్డి . (బెంగుళూరు మేనేజంగ్ బిజినెస్) గా పనిచేయు వీరు. గ్యారంపల్లి పి హెచ్.సి కి 2000/- బ్యాండజ్ రోల్స్ డాక్టర్ ఉదయార్ కిరణ్ అందజేసి వారి యొక్క సహృదయం చాటుకున్నారు.ఇందులోభాగంగాఎంపీటీసీస్నేహితులు .వెంకటరమణ రెడ్డి సిబ్బంది , బి .రోఖా నాయక్, శ్యామల,గంగాధర్,రేడ్డమ్మ , సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

ద్రౌపతి కళ్యాణం

విశాలాంధ్ర-రామాపురం: మండల కేంద్రంలోని రామాపురంలో మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం 9 వ రోజు పగలు ద్రౌపతి కళ్యాణం ఈ కార్యక్రమాన్ని నల్లగుట్టపల్లి గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధ్యలో రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి ద్రౌపతి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ స్వామికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ద్రౌపతి కళ్యాణోత్సవమును తిలకించారు. కార్యక్రమాన్ని హరిదాసు తిరుపతి వాస్తువులు డీఎంకే సీతాలక్ష్మి ఆధ్వర్యంలో హరికథ ప్రజలకు అర్థమయ్యే రీతిలో గానం చేయడం అందర్నీ ఆకట్టుకుంది. రాత్రి ద్రౌపతి కళ్యాణం డ్రామాల రూపంలో లక్కిరెడ్డిపల్లి మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర నాట్య కలమండలి మల్లి నాయుడు వారిచే డ్రామా ప్రదర్శించి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.. ఈ మహాభారత యజ్ఞం కార్యక్రమానికి లక్కిరెడ్డి పల్లె. రామాపురం. వీరబల్లి. రాయచోటి. తదితర ప్రాంతాల నుంచి ప్రజలు ఈ ద్రౌపతి కళ్యాణ్ ఉత్సవానికి తండోపతండాలుగా వచ్చి హరికథను వీక్షించారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మహాభారత యజ్ఞం లో భాగంగా సోమవారం నల్లగుట్ట పల్లి గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి.ఆయన సొంతంగ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో మహాభారత యజ్ఞం కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి. జనార్ధన్ రెడ్డి మాసన వెంకటరమణ. నాగభూషణ్ రెడ్డి. ప్రసాద్ రెడ్డి. ఏ. పెద్దరెడ్డి నాగబసిరెడ్డి. భవనం వెంకటరామిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ప్రతి సోమవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 18వ వారానికి చేరుకుంది.వైఎస్ఆర్ సిపి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో ఈ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయా లకు గ్రీవెన్ సెల్ నిమిత్తం వచ్చిన అర్జీ దారులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రుచికరమైన భోజనంతో పాటు అరటిపండును సైతం అందచేస్తున్నారు.వారం వారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన,నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ అధికారులే డికెటి నిబంధనలు మరచిపోవడం శోచనీయం

బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బద్వేలు నియోజకవర్గంలోని రెవెన్యూ సిబ్బంది డీకేటీ స్థలాలు, డీకేటి భూముల విషయంలో ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా మరిచిపోయారని కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా పోరుమామిళ్ల, బద్వేలు మరియు గోపవరం ప్రాంతాల నుండి అనేక మైనటువంటి రైతు సమస్యలు స్థలాల సమస్యలు మా దృష్టికి వస్తున్నాయన్నారు. బాధితులు తమకు జరిగినటువంటి అన్యాయం గురించి చెబుతుంటే ఆశ్చర్యం వేస్తుంది అన్నారు. డీకేటి ఇంటి స్థలాలు, వ్యవసాయ పొలాలు పట్టాలు పొందిన వ్యక్తులు ఇతరులకు అమ్మ రాదనే నిబంధన ప్రధానంగా ఉంది. డికెటి స్థలాలు అమ్మ రాదు, కొనరాదు అనే నిబంధనను పూర్తిగా మరచిపోయి రెవెన్యూ సిబ్బంది కనుసన్నల్లోనే అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు జరుగుతున్నటువంటి అన్యాయాల గురించి, రెవెన్యూ సిబ్బంది యొక్క పూర్తి లంచగొండితనం గురించి, గతంలో ఎమ్మార్వోలు చేసిన అక్రమ ఆన్లైన్ విధానాలు, ప్రస్తుతం ఎమ్మార్వోలు చేస్తున్న అక్రమాల గురించి మరియు అధికార వైసిపి నాయకులు చేస్తున్న భూదందాలు, దౌర్జన్యాల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతేకాకుండా పూర్తి సమాచారంతో బిజెపి రాష్ట్ర నాయకుల సహకారంతో రెవెన్యూ కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాంతంలోని రెవెన్యూ శాఖలోని ఆర్ఐ, క్లర్క్, సీసీ స్థాయి ఉద్యోగులు కూడా కోట్లకు పడగలెత్తారు అనేది నగ్నసత్యం. ఈ విధానం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పేదలకు ఒక సెంటు స్థలం కూడా దొరకదు, ప్రభుత్వ అవసరాలకు స్థలాలు దొరికే పరిస్థితి పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి రాబోతోంది. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ మరియు పేదలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేయుటకు మరియు ధర్నాలు చేయుటకు బిజెపి సిద్ధంగా ఉందని ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య,, బిజెపి నాయకులు జింక బాలకృష్ణ, జగన్లు పాల్గొన్నారు.